క్లుప్తంగా

జనాభాను నియంత్రించుకోవాలి



కోడుమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కోడుమూరు రూరల్: పెరుగుతున్న జనాభాను నియంత్రించుకోలేకపోతే అనేక నష్టాలను చవి చూడాల్సి ఉంటుందని లద్దగిరి పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని కోడుమూరులో విద్యార్థులతో లద్దగిరి పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించి జనాభా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌ఓ శాంత, సూపర్‌వైజర్ లక్ష్మి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

నేడు పులకుర్తిలో గడప గడపకు మన ప్రభుత్వం

కోడుమూరు రూరల్: మండలంలోని పులకుర్తి గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుంటారన్నారు. మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొనాలని ఎంపీడీఓ కోరారు.

నేడు గులాం రసూల్ ఖాన్ వర్ధంతి

కర్నూలు(కల్చరల్): కర్నూలు చివరి నవాబు గులాం రసూల్ ఖాన్ వర్ధంతిని బుధవారం నిర్వహించనున్నట్లు ఇంటలెక్చువల్ కలెక్టివ్ జిల్లా అధ్యక్షుడు ఎం. ఖదీరుల్లా, కార్యదర్శి ఇనాయతుల్లా మంగళవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. స్థానిక టీజీవీ కళా క్షేత్రంలో నిర్వహించనున్న వర్ధంతి సభకు కవులు, రచయితలు, చరిత్రకారులు, మేధావులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

గిరిజన వసతి గృహం ఏర్పాటు చేయండి

కర్నూలు(అర్బన్): కళాశాల విద్య అభ్యసిస్తున్న గిరిజన బాలికలకు నగరంలో గిరిజన వసతి గృహం ఏర్పాటు చేయాలని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప కోరారు. మంగళవారం ఆయన విజయవాడలో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ రవీంద్ర బాబును కలిసి వినతి పత్రం అందించారు. డైరెక్టర్‌ను కలిసిన వారిలో అంబేడ్కర్ యువజన సంఘం నాయకుడు కృష్ణమూర్తి ఉన్నారు.

శ్రీకృష్ణుడే జగద్గురువు



త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్న సేవా సమితి సభ్యులు

కర్నూలు కల్చరల్: ఆషాఢమాసం గురుపౌర్ణమిని పుష్కరించుకుని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని డాక్టర్స్ కాలనీ, శరీన్ నగర్‌లలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. గురు పౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణుడే అని సేవా సమితి సభ్యులు నాగయ్య అన్నారు. శ్రీకృష్ణుడే జగద్గురువు అన్నారు. గురు పౌర్ణమి రోజున శ్రీకృష్ణ పరమాత్మతనే గురువుగా పూజించాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు కల్యాణ్, వాసు, వెంకటేష్, జగన్, రాజేశ్వరి, మధు, వాణి, దివ్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక

కర్నూలు (న్యూసిటీ): రాయలసీమ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాలో 69 మందిని ఉద్యోగాలు వరించాయి. డెస్టినీ టెక్ సర్వీస్ ఆధ్వర్యంలో ఐదు కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించి తమకు కావాల్సిన వారిని ఎంపిక చేసుకున్నారని వర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఎ.ఆనందరావు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ షేక్ మహమ్మద్ జక్రియా, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్‌రెడ్డి, అధ్యాపకుడు బీఏ. శరత్ మనోహర్‌బాబు, ప్లేస్‌మెంట్ అధికారులు డాక్టర్ రామకృష్ణ, ఫారిదా పాల్గొన్నారు.

గంజాయి సీజ్

కర్నూలు: నగర శివారులోని రోజా వీధి చివర రైల్వే హంద్రీ బ్రిడ్జి కింద కొంతమంది యువకులు గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం అందడంతో రెండో పట్టణ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పాతబస్తీకి చెందిన ఐదుగురు యువకులు హంద్రీ బ్రిడ్జి కిందకు చేరి గంజాయి సేవిస్తుండగా వారి వద్ద తనిఖీలు నిర్వహించగా ఒక్కొక్కరి వద్ద 100 నుంచి 150 గ్రాముల దాకా గంజాయి పొట్లాలు ఉన్నాయి. వారి నుంచి 650 గ్రాముల గంజాయి సీజ్ చేసి, యువకులను స్టేషన్‌కు తీసుకెళ్లి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. చదువులకు స్వస్తి చెప్పి వ్యసనాలకు బానిసలైతే జీవితం అంధకారమవుతుందని సీఐ శ్రీనివాసులు వారిని హెచ్చరించారు. నిందితులను కోర్టులో హాజరుపరుచగా రిమాండ్‌కు ఆదేశించారని తెలిపారు.



అధికారులతో కార్డు అందుకుంటున్న ఈ రైతు పేరు ప్రహ్లాద. సి.బెళగల్ మండలం బురాన్‌దొడ్డి గ్రామానికి చెందిన ఇతడు అదే గ్రామానికి చెందిన మరో రైతు పొలాన్ని కౌలుకు చేస్తున్నాడు. భూ వివరాలు భూ యాజమాని పేరుపై ఉండటంతో పంట నష్ట పరిహారం, పంట సాగు సాయం, సంక్షేమ పథకాలు అందేవి కావు. ఇదే విషయాన్ని వలంటీర్ జనార్దన్ ద్వారా సచివాలయాల ఉద్యోగులకు తెలపడంతో వారు వివరాలు నమోదు చేసుకున్నారు. మంగళవారం ఎంపీడీఓ రాముడు, వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్ లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి కౌలు రైతు కార్డు అందజేశారు. ఇంటికే కార్డు రావడంతో రైతు ప్రహ్లాద సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులకు ధన్యవాదాలు తెలిపాడు.



ఈ చిత్రంలో ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వ్యక్తి పేరు గొల్ల మద్దిలేటి. సి.బెళగల్ మండలం క్రిష్ణదొడ్డి గ్రామానికి చెందిన ఇతనికి ఇద్దరి కుమారులు మహేంద్ర, వేణుగోపాల్ ఉన్నారు. జనన ధ్రువీకరణ పత్రాల కోసం జగనన్న సురక్ష కార్యక్రమంలో వలంటీర్ శ్రీను ద్వారా దరఖాస్తు చేసుకున్నాడు. ఇద్దరి కుమారుల జనన ధ్రువీకణ పత్రాలు మంగళవారం అధికారులు ఇంటికే వచ్చి అందజేయడంతో అతడు సంతోషం వ్యక్తం చేశాడు.

అర్హులకు మంచి జరగాలన్నదే ధ్యేయం



వర్కూరులో లబ్ధిదారుడికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కోడుమూరు రూరల్/సి.బెళగల్/గూడూరు రూరల్: అర్హులందరికీ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. మంగళవారం కోడుమూరు మండలంలోని వర్కూరు, సి.బెళగల్ మండలంలోని బురాన్‌దొడ్డి, బ్రాహ్మణదొడ్డి, గూడూరు మండలంలోని గుడిపాడు, చనుగొండ్ల గ్రామాల్లో జగనన్న సురక్ష సదస్సులు నిర్వహించి లబ్ధిదారులకు కావాల్సిన సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సదస్సుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారన్నారు. స్పందన, జగనన్నకు చెబుతాం కార్యక్రమాల ద్వారా అర్జీలు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అర్హత ఉండి పథకాలు దరిచేరని వారు ఇంకా ఎవరైనా ఉంటే జగనన్న సురక్ష సదస్సుల్లో అర్జీలిస్తే పరిశీలించి పథకాలు అందజేస్తామన్నారు. ఆయా సదస్సుల్లో కోడుమూరు తహసీల్దార్ జయన్న, ఎంపీడీఓ చంద్రశేఖర్, సి.బెళగల్ ఎంపీపీ బొంతల మునెప్ప, ఎంపీడీఓ రాముడు, తహసీల్దార్ శేషఫణి, గూడూరు ఎంపీపీ సునీత, ఎంపీడీఓ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు: మండల పరిధిలోని నాయకల్లు, పర్ల-1 సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు పాల్గొని నాయకల్లు గ్రామ సచివాలయం పరిధిలో 530 మందికి, పర్ల-1 సచివాలయం పరిధిలో -440 మందికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ జీవీ రమణమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ గిరికుమార్‌రెడ్డి, ఈఓఆర్డీ రవికిషోర్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, పర్ల సర్పంచ్ హనుమక్క, ఎంపీటీసీ అశోక్‌వర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



మహిళలకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న డీపీఓ నాగరాజు నాయుడు



అర్హులకు సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

పాణ్యం: మండల పరిధిలోని కొణిదేడు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష సదస్సులో ఎంపీపీ ఉసేనిబీ పాల్గొని పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సువార్తమ్మ, ఎంపీటీసీ సభ్యులు రవిరెడ్డి, తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి, ఎంపీడీఓ దస్తగిరి, మండల సచివాలయాల కన్వీనర్ గుద్దేటి సుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు, నాయకులు

గడివేముల: సాంకేతిక సమస్యలతో సంక్షేమ పథకాలు అందని అర్హులను గుర్తించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నాగమద్దమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు ఆర్బీ చంద్రశేఖరరెడ్డి సూచించారు. మండల పరిధిలోని చిందుకూరు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని వారి నుంచి వచ్చిన అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ మేరకు 414 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందించారు. వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షే పథకాలు, ధ్రువీకరణ పత్రాలను అందజేయడమే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప,ఏఓ హేమసుందర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ మూర్తి,వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటక్రిష్ణారెడ్డి,తిరుపంరెడ్డి,ఈఓపీఆర్డీ అబ్దుల్ ఖాలీక్,పంచాయతీ కార్యదర్శులు ఇస్మాయిల్,నాగేశ్వరరెడ్డి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

కల్లూరు : నందికొట్కూరు రోడ్డులో ఉన్న టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మండ్లెం గ్రామం రెడ్డి కులానికి చెందిన ఆడపడచుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి సతీమణి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చాలా ఏళ్ల తర్వాత కలుసుకున్న వీరంతా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం భాగ్యలక్ష్మిని శాలువాతో సత్కరించారు.



భాగ్యలక్ష్మిని సత్కరిస్తున్న దృశ్యం

అపూర్వ సమ్మేళనం నిర్వహించిన సరళ, ఇందిర, అనురాధ, సునితలను ప్రత్యేకంగా అభినందించారు.

రీసర్వే పకడ్బందీగా చేపట్టండి

కర్నూలు (టౌన్): రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలని నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ సూచించారు. మంగళవారం సాయంత్రం స్థానిక నగరపాక కౌన్సిల్ హాలులో నగరంలోని అన్ని సచివాలయాల సిబ్బందికి 5 కంప్యూటర్లు, 130 ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే డ్రోన్ సర్వే విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఇప్పటికే ప్రభుత్వం రూపొందించిన యాప్ ప్రకారం సచివాలయాల సిబ్బంది సర్వే నంబర్ల హద్దులు, ఖాళీ స్థలాల గుర్తింపు, వివాదాలకు అవకాశం లేకుండా త్వరితగతిన సర్వే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ మోహన్‌కుమార్, సహాయ సిటీ ప్లానర్లు హాయత్, రంగస్వామి, దామోదర్, సుబ్బన్న, రాముడు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సుంకులమ్మకు బోనాలు సమర్పించిన ఎస్వీ దంపతులు



ప్రత్యేక అలంకరణలో సుంకులాపరమేశ్వరి మాత

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు మండలం పంచలింగాలలో సుంకులాపరమేశ్వరిమాతకు మంగళవారం కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, విజయమనోహరి దంపతులు బోనాలు సమర్పించారు. ఎస్వీ విజయమనోహరి బోనాలు తలపై పెట్టుకుని ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కు చెల్లించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు సంతోషమ్మ, పంచలింగాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సుంకులాపరమేశ్వరి మాతకు బోనాలు సమర్పిస్తున్న ఎస్వీ విజయమనోహరి

వెల్లువెత్తిన వలంటీర్ల నిరసనలు

- పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం
- ఎంపీడీఓ కార్యాలయం నుంచి ర్యాలీ

పాణ్యం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం వలంటీర్లు చేపట్టిన నిరసనలు వెల్లువెత్తాయి. పవన్ తీరుపై వలంటీర్లు మండిపడ్డారు. మండల కేంద్రమైన పాణ్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. నాలుగు కూడళ్ల వద్దకు చేరుకొని మానవహారంగా ఏర్పడ్డారు. పవన్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సచివాలయాల మండల కన్వీనర్ గుద్దేటి సుమంత్‌రెడ్డి, వలంటరీలు మాట్లాడుతూ రాష్ట్రం దేశంలోని అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉందటే దానికి కారణం ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండే వలంటరీ వ్యవస్థనే కారణమన్నారు. ఎంలాటి స్వార్థం లేకుండా కేవలం గౌవర వేతనంతో నిత్యం ప్రజలకు తలుపుతట్టి సంక్షేమ పథకాలు అందిస్తుంటే పవన్‌కళ్యాణ్ మాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు అన్నారు. కరోనా సమయంలో వలంటరీలు తమ ప్రాణాలను తెగించి ప్రజలకు భరోసా కల్గించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. వెంటనే వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పవన్ దిష్టిబొమ్మ దహనం

సి.బెళగల్: జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను మండల కేంద్రంలో మంగళవారం వలంటీర్లు దహనం చేశారు. ఇటీవల వలంటీర్లపై పవన్ చేసిన వ్యాఖ్యలకు గానూ నిరసనలు కొనసాగుతున్నాయి. సి.బెళగల్, కంబదహాల్, బురాన్‌దొడ్డి, పలుకుదొడ్డి గ్రామాల వలంటీర్లు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో పవన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎస్ఐ పీరయ్యకు ఫిర్యాదు చేశారు. పవన్ చిత్రపటాలను, దిష్టిబొమ్మను ర్యాలీగా బస్టాండ్ వరకు ఊరేగించి దహనం చేశారు. తక్షణమే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.



పాణ్యంలో పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వలంటీర్లు

గూడూరులో..

గూడూరు: వలంటీర్ల పని తీరుపై జన సేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం పట్టణ వలంటీర్లు నిరసన వ్యక్తం చేశారు. నగర పంచాయతీ కార్యాలయం నుంచి ర్యాలీగా పాత బస్టాండ్ వద్దకు చేరుకుని పవన్ దిష్టి బొమ్మ దహనం చేశారు. పవన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

పవన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

ఓర్వకల్లు: వలంటరీ వ్యవస్థను కించపరచేలా దుర్భాషలాడిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని మండలంలోని వలంటీర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మగళవారం మండల కేంద్రమైన ఓర్వకల్లు ఎంపీడీఓ కార్యాలయం వద్ద వలంటీర్లు మోకాళ్లపై నిల్చుని వినూత్నంగా నిరసన చేపట్టారు. అదేవిధంగా నన్నూరులోని మూడు సచివాలయాల పరిధిలో వున్న వలంటీర్లు పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ నిస్వార్థంగా, పారదర్శకంగా సేవలు చేస్తున్న వలంటీర్లపై పవన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్యగా ఖండించారు. పవన్ తప్పకుండా క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉధ్రతం చేస్తామిన హెచ్చరించారు.



గడివేములలో పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మతో నిరసన తెలుపుతున్న వలంటీర్

వలంటీర్లకు పవన్ క్షమాపణ చెప్పాలి

గడివేముల: వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని వలంటీర్లు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన గడివేములలో సచివాలయం వద్ద పవన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పలువురు మాట్లాడుతూ నిస్వార్థంగా సేవలు అందజేస్తున్న వలంటీర్లను సంఘ విద్రోహ శక్తులుగా పవన్ పోల్చడం దారుణమన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి కష్టపడ్డామని గుర్తుచేశారు. వలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో వలంటీర్లు అజయ్, మధు, ప్రేమ్‌కుమార్, రెహనా, విజయ, సామన్న, శ్రీధర్, మౌలాబీ తదితరులు పాల్గొన్నారు.



సి.బెళగల్ స్టేషన్‌లో ఎస్ఐ పీరయ్యకు పవన్‌పై ఫిర్యాదు చేస్తున్న వలంటీర్లు



గూడూరులో పవన్ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న వలంటీర్లు



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న న్న వలంటీర్లు



నన్నూరులో పవన్ దిష్టిబొమ్మకు నిప్పు పెడుతున్న దృశ్యం

రేషన్ డీలర్ల నూతన కమిటీ ఎన్నిక

గడివేముల: మండల రేషన్ డీలర్ల నూతన కమిటీ ఎన్నుకున్నట్లు నంద్యాల జిల్లా కమిటీ అధ్యక్షుడు బ్రహ్మయ్య తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో అన్ని గ్రామాల్లోని రేషన్ డీలర్లు సమావేశమయ్యారు. మండల గౌరవ అధ్యక్షునిగా చంద్రమౌళీశ్వర రెడ్డి, ప్రసిడెంట్‌గా శ్రీనివాసులు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా షఫివుల్లా, ప్రధానకార్యదర్శిగా హుసేన్ సాహేబ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కేసీ కాల్వకు నీటి విడుదల

గూడూరు: సుంకేసుల డ్యాం నుంచి కర్నూలు నగర ప్రజల తాగు నీటి అవసరాల నిమిత్తం 189 క్యూ సెక్కుల నీటిని విడుదల చేసినట్లు మంగళవారం డ్యాం అధికారులు తెలిపారు. ఇన్‌ఫ్లో నిలిచి పోయిందని, డ్యాంలో 0.917 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

నలుగురిపై కేసు నమోదు

సి.బెళగల్: పొలం రస్తా విషయంలో జరిగిన ఘర్షనకు సంబంధించి పోలీసులు మంగళవారం నలుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ పీరయ్య తెలిపిన వివరాలు.. మండలంలోని తిమ్మందొడ్డి గ్రామానికి చెందిన గొల్ల నరసింహుడు ఈనెల 9న తన పొలానికి వెళ్తుండగా దారి లేదంటూ అదే గ్రామానికి చెందిన గొల్ల బజారి, వెంకటేష్, నడిపి బజారి, సోమేష్ అడ్డుకున్నారు. ఇదే క్రమంలో నరసింహుడు, అతడి కుమారుడు సురేష్‌పై దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

దేశంలోనే వలంటీర్ వ్యవస్థ స్ఫూర్తిదాయకం

ఓర్వకల్లు: వలంటీర్ వ్యవస్థ దేశంలోనే స్ఫూర్తిదాయకంగా నిలిచిందని కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు అండ చూసుకునే వలంటరీ వ్యవస్థను కించపరుస్తూ మాట్లాడటం సబబుకాదన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సేవంలదిస్తున్న వలంటీర్లకు ఇప్పటికైనా పవన్ భేషరత్తుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పవణ్ కళ్యాణ్ చంద్రబాబుకు దత్త పుత్రుడుకాదని ఆయన పరమ సుంట పుత్రుడని జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు ఎద్దేవా చేశారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీకాంతారెడ్డి, పి. మహేశ్వరరెడ్డి, సోమశేఖరరెడ్డి, గుట్టపాడు మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

సిద్ధేశ్వరంపై ఐకానిక్ బ్రిడ్జిని అడ్డుకుంటాం

కర్నూలు కల్చరల్: సిద్ధేశ్వరంపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణాన్ని అడ్డుకుంటామని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర రెడ్డి హెచ్చరించారు. సిద్ధేశ్వరం వద్ద తీగల వంతెనకు బదులుగా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్‌అండ్‌బీ ఎస్ఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధేశ్వరం వద్ద కృష్ణా నదిపై తీగల వంతెన నిర్మాణానికి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని భారతీయ జనతా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాయలసీమ డిక్లరేషన్‌లో తీగల వంతెన ప్రస్తావన లేదన్నారు. సిద్ధేశ్వరం అలుగు మాత్రమే ఉందన్నారు. సిద్ధేశ్వరం అలుగును టెక్నికల్‌గా బ్రిడ్జికమ్ బ్యారేజ్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. రాయలసీమ సమస్యల సాధనకు ఈనెల 28న చేపట్టే చలో ఢిల్లీకి రాయలసీమ జిల్లాల నుంచి ప్రజలు తరలి రావాలని కోరారు.

గడప గడపకు సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కోడుమూరు రూరల్: నవరత్నాల పథకాలతో గడప గడపకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పులకుర్తి ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటింటికి వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా నాలుగేళ్లలో పొందిన లబ్ధిని వివరించి సంక్షేమ క్యాలెండర్‌ను అందించారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వీధి రోడ్లు, మురుగు కాల్వలు, తాగు నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, ఏఓ రవిప్రకాష్, ఈఓఆర్డీ మంజుల, ఏపీఎం పుష్పావతి, ఏపీఓ రమాదేవి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఇమ్మానేయులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు సత్యారెడ్డి, లక్ష్మన్న, పెద్ద గిడ్డయ్య, గిరి, నాగేంద్ర, గోపాల్, నాగరాజు, లాయర్ ప్రభాకర్, సచివాలయ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, వలంటరీలు పాల్గొన్నారు.

200 రోజులు పూర్తి..

కోడుమూరు రూరల్/గూడూరు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పులకుర్తి, గూడూరులో మంగళవారం ఎమ్మెల్యే సుధాకర్ పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గ ప్రజలు, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలందిస్తున్న ప్రోత్సాహంతోనే కార్యక్రమం విజయవంతమైందని ఎమ్మెల్యే అన్నారు. గూడూరు పాత బస్టాండ్ సెంటర్‌లో దివంగత నేత, డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూల మాలలు వేశారు. మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు పీఎన్ అస్లామ్, బోయ లక్ష్మన్న, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ జే.ఆబేలు, సచివాలయాల కన్వీనర్ ఎల్.వెంకటేశ్వర్లు, పత్తి రంగడు, సత్యాలు, జూలకల్లు కాంతారెడ్డి, మునుగాల రామాంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



స్థానికులకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం